# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, జూలై 17, 2025






## నిజామాబాద్ జిల్లా ప్రముఖులతో

# గవర్నర్ ఇష్టాగోష్టి

### ఫోటో ఎగ్జిబిషన్ సందర్శన






**నిజామాబాద్ ప్రతినిధి, జులై 16 (నినాదం) :** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాకు చెందిన వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన కవులు, కళాకారులు, రచయితలు, జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందిన క్రీడాకారులు, సామాజిక కార్యకర్తలు పలు రంగాలకు చెందిన ప్రముఖులతో ఇష్టాగోష్టి జరిపారు. తెలంగాణ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం, కలెక్టరేట్ కు విచ్చేసిన గవర్నర్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాకు చెందిన శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ తదితరులు గవర్నర్ ను పూలబొకేలు అందించి సాదరంగా స్వాగతం పలికారు. జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరు ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మొదటగా సందర్శించారు. జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి ఫోటో ఎగ్జిబిషన్ ఆధారంగా ఆయా శాఖల కార్యక్రమాల వివరాలను తెలియజేయగా, గవర్నర్ ఎంతో ఆసక్తితో ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన జిల్లాకు చెందిన కవులు, కళాకారులు, రచయితలు, జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందిన క్రీడాకారులు, సామాజిక కార్యకర్తలు పలు రంగాలకు చెందిన ప్రముఖులతో ఇష్టాగోష్టి భేటీ నిర్వహించారు. ఆయా రంగాలలో సేవలందిస్తున్న ప్రముఖుల గురించి గవర్నర్ పేరుపేరున వివరాలు తెలుసుకుని అభినందించారు. పిన్న వయసులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణ, అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారిణి గూగులోత్ సౌమ్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రమేష్ కార్తీక్ నాయక్ లతో పాటు బల్లాష్ట మల్లేష్ (థియేటర్ ఆర్టిస్ట్), కందకుర్తి యాదవరావు (చరిత్రకారులు), చిన్ని కృష్ణుడు (ఆదర్శ రైతు)తో పాటు వివిధ రంగాల ప్రముఖులతో చర్చ గోష్ఠి జరిపిన అనంతరం గవర్నర్ వారితో పాటు, జిల్లా అధికారులతో కలిసి ఫోటో సెషన్ లో పాల్గొన్నారు. అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై ఉద్యమించాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**జమ్మికుంట, జూలై 17 (నినాదం):** స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రోజున హుజురాబాద్ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ కదిరె రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ,పట్టణ కేంద్రంలో ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను అధ్యయనం చేసి ఎక్కడికక్కడ నిర్దిష్ట కార్యాచరణతో ఆందోళన, పోరాటాలు నిర్వహించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు నిరంతర పోరాటాలు చేయాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించాలన్నారు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఉద్యోగాలు లేని యువతకు నిరుద్యోగ భృతి కేటాయించాలని డిమాండ్ చేశారు.. ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయ జోక్యం లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రజా అనుకూల నిర్ణయాలను స్వాగతిస్తూనే ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు.పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. మహిళలకు నెలకు 2500 రూపాయలు వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు తయారు చేస్తుందన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా చేసిందని, కార్మికుల శ్రమను పెట్టుబడుదారులు దోచుకునేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచిందన్నారు. కార్మికుల శ్రమను కార్పొరేట్లకు పెట్టుబడుదారులకు దోచి పెట్టేందుకే అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ సామాజిక, ఆర్థిక భద్రతకు విఘాతం కలిగిస్తుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తెస్తూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టి వేసిందన్నారు. ఎమ్మెస్పీకి చట్టబద్ధత కల్పించకుండా దళారుల దోపిడీకి ఊతమిస్తుందన్నారు. దేశంలో అన్నదాతల ఆత్మహత్యలు పెరిగిపోయాయి అన్నారు. రైతాంగానికి సరిపడా ఎరువులు డీలర్లు డిస్ట్రిబ్యూటర్లు ఎంఆర్పి ధర కంటే ఎక్కువ ధరకు అమ్ముతున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించాలని సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్ హుజురాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్, మండల నాయకులు దాట్ల రత్నాకర్, రాచపల్లి సారయ్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ కంటే నీచంగా మాట్లాడటం సిగ్గు చేటు



**కరీంనగర్, జులై 16 నినాదం :** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కార్పొరేటర్ కంట్టే కింద్ది స్థాయి నాయకుడిగా నీచంగా మాట్లాడటం సిగ్గు చేటు అని మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నిన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ స్కూల్ పిల్లలకు సైకిల్ లు పంపిని చేసే కార్యక్రమం లో మా ముస్లింలా చిన్న పాటి రిజర్వేషన్ ను కుడా తీసివేయాలి అనడం ముస్లిం ల రిజర్వేషన్ తీయకపోతే ఆందోళనలు చేస్తాం అనడం చాలా బాధాకరం స్కూల్ పిల్లలకు పంపిణి చేసిన సైకిళ్లు బండి సంజయ్ స్వంత డబ్బు కాదు బీజేపీ ప్రభుత్వం డబ్బులు కాదు పెద్ద కంపనీ లు కార్పొస్ ఫండ్ లోనివి మీరు ఏదో పొడుసుకొని తెచ్చినవి కాదు మీ బీసీ లరిజర్వేషన్ ను మేము ఎప్పుడైనా వెతిరేకించినమ మీకు ఎంతైనా ఇవండీ మాకు ఎలాంటి అభ్యంత్రం లేదు కానీ మాకు గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన చిన్న పాటి రిజర్వేషన్ ను సంజయ్ వెతిరేకిస్తే మేము ఊరుకు నేది లేదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ బీసీ ల కోసం 42% రిజర్వేషన్ ప్రకటించుతే మీరు బీజేపీ బీసీ ఎంపీ లు నీవు గాని నిజామాబాదు ఎంపీ అరవింద్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 42% శాతం రిజర్వేషన్ కు మీరు కుడా సహకరించి మీ కేంద్ర ప్రభుత్వన్ని మోడీ బీసీ పీఎం ను ఒప్పించి తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 42% మా బీసీ లకు రిజర్వేషన్ ఇచ్చింది మీరు కుడా మాకు సహకరిచి ఇంకో 8% పెంచి మొత్తం 50 శాతం చేసి బీజేపీ బీసీ లకు వెతిరేకం కాదు అనే లా మీ బీజేపీ తెలంగాణా 8 ఎంపీ లు ఢిల్లీ వెళ్లి సహకరించగలరు కావలంట్టే మా కాంగ్రెస్ బీసీ మంత్రులు ఎంపీలు కుడా మీతో వస్తారు వీరికి సహకరిచి తెలంగాణా బీసీ లకు మీరు మీ బీజేపీ ప్రభుత్వం ఏమి చేసిందో స్పష్టంగా చెప్పాలన మీరు మీ తెలంగాణా బీజేపీ ఎంపీ లు పాద దర్శకను చాటాలని డిమాండ్ చేతున్నాం రిజర్వేషన్ లు ఇచ్చే ప్రతి సారి ముస్లిం లను అడ్డు పెట్టుకొని బీసీ లకు అన్యాయం చేస్తున్నారు బీజేపీ వారు మీ కు నిజమైన ప్రేమ బీసీ ల పై ఉంటే 42% కి తోడు మరో 8 శాతం పెంచి 50% వరకు చేయాలనీ కాంగ్రెస్ మైనారిటీ సెల్ పక్షాన డిమాండ్ చేతున్నాము బండి సంజయ్ అవగాహనా లేక మాట్లాడటం బాధాకరం బాబ సాహెబ్ అంబే ద్కర్ రాసిన రాజ్యగానికి ముస్లిం రిజర్వేషన్ వెతిరేకం గా ఉన్నాయి అని అది తప్పు తెలుసుకో మాట్లాడాలి అంట్టున్నాం బీజేపీ పార్టీ వారు కానీ బండి సంజయ్ కానీ కేంద్ర ప్రభుత్వంవచ్చి 12 సంవత్సరాలనుండి ఒక్క సారి కుడా అభివృద్ధి గురించి మాట్లాడిన దకలాలు లేవు ఏమైనా హిందూ ముస్లిం ల మధ్య తగధాలు పెట్టడం హిందువులని కేవలం ఓటు బ్యాంక్ గా మలవడం తప్ప మెజారిటీ హిందూలని దేవులప్మెంట్ చేసిన దఖలాలు లేవు పెద్ద పెద్ద బీజేపీ లీడర్ల పిల్లలు విదేశాల్లో చదువు కుంటారు బిజ్నెస్ చేస్తారు కానీ మన లాంటి బీసీ ఎస్సి మైనారిటీ వారి పిల్లలను వీరు ఊసగొల్పి హిందూ ము స్లిం అంటూ ఫీలింగ్ తీసుకోవచ్చి తగాదాలు చేసి చేసు లు పెటించడం చేస్తారు ఈలాంటి దొంగ లుచ్చా నాయకులను తగిన గుణపాఠం చెప్పాలని అన్నికులాల వర్గాల ప్రజలని నాయకులని నమస్కరించి వేడుకుటున్నాము

# బిజెపిలో భగ్గుమన్న విభేదాలు

### పార్టీ కార్యక్రమాలకు సమాచారం ఇవ్వడం లేదు
### కలుపుకొని పోతుంటే కాదు పొమ్మంటున్నారు
### జమ్మికుంట లో ఈటెల అనుచర వర్గం సమావేశం



**జమ్మికుంట, జూలై 17 (నినాదం)** జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో బిజెపి అసమ్మతి నేతలు ఈటల రాజేందర్ అనుచర వర్గం ప్రత్యేక సమావేశం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ జమ్మికుంట మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేందర్ రాజు మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ బీసీ నాయకులు కొమ్ము అశోక్ తో పాటు పలువురు మండల స్థాయి నాయకులు సుమారు వందమంది కార్యకర్తలు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ, హుజరాబాద్ ఉప ఎన్నికల సమయంలో ఈటెల రాజేం దర్ బిజెపి పార్టీ నుండి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారని అనంతరం జరిగిన పరిణామాలలో టిఆర్ఎస్ పార్టీ నుండి మీమంతా కూడా ఈటల రాజేందర్ ఆహ్వానం మేరకు బిజెపి పార్టీలో చేరామని అప్పటినుండి బిజెపి అధిష్టానం సూచన మేరకు కార్యక్రమాలు చేయ డం జరిగిందని వారు తెలిపారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్ని కల్లో బిజెపి నుండి ఈటెల రాజేందర్ హుజరాబాద్ ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటికీ స్వల్ప మెజార్టీతో ఈటెల ఓడిపోవడం జరిగిందని అయినప్పటికీ ఆయన ఆదేశాలతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వ ర్తిస్తూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందని వారు తెలి పారు. గత కొద్దిరోజులుగా పార్టీ అధిష్టానం అందర్నీ కలుపుకొని పోవాలని పలుమార్లు చెప్పినప్పటికీ కొంతమంది స్థానిక నేతలు కావాలని తమకు పార్టీ కార్యక్రమాలపై సమాచారం ఇవ్వకుండా మమ్మల్ని దూరంగా ఉంచడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి జిల్లా అధ్యక్షుడు దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ స్థానిక నేతల్లో మార్పు రావడంలేదని కేవలం ఈటెల రాజేందర్ అనుచరులుగా మాపై ముద్ర వేసి పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంచడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కొంతమంది మాత్రమే బండి సంజయ్ కి అనుకూలంగా వ్యవహరిస్తూ పార్టీని మొత్తం వారే నడిపిస్తున్నట్లు కేంద్రమంత్రి దృష్టిలో మాకు స్థానం లేకుండా చేయడం జరుగుతుందని దీనిపై గతంలో ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లగా పార్టీలో అందరు కలిసి పనిచేయాలని ఆయన సూచించినట్లు తెలిపారు. ఈటల రాజేందర్ హుజరాబాద్ నుండి మల్కాజిగిరి కి వెళ్లి అక్కడ ఎంపీగా పోటీ చేసి గెలుపొందగా ఆయన హుజరాబాద్ పై దృష్టి పెట్టకపోవడం పూర్తి సమయం మల్కాజిగిరి పార్లమెంటులో కేటాయించడం తో అప్పుడు ఆయన వెంట ఉన్న నాయకులు ఇప్పుడు ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడుతూ ఆయనతో ఉన్న మమ్మల్ని కూడా పార్టీకి దూరం చేయాలని చూస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం స్పందించి అందర్నీ సమన్వయ పరుస్తూ పార్టీ కార్యక్రమాలకు మాకు సమాచారం ఇస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాకు కూడా సముచిత స్థానం కల్పించాలని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని వారు తెలిపారు. మేము మాత్రమే బహిరంగంగా మాట్లాడడం జరుగుతుందని చాలామంది బిజెపి నేతలు అసమ్మతితో ఉన్నారని అందరూ కలిస్తేనే పార్టీ బాగుంటుందని స్వార్థం కోసం నాయ కుల కార్యకర్తల మధ్య విభేదాలు సృష్టిస్తే పార్టీకి కష్టమని భారీ నష్టం కూడా జరుగుతుందని వారు తెలిపారు. ఈ విషయంపై త్వరలోనే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ను కలిసి ఆ సమస్యను విన్నవిస్తామని వారు తెలిపారు. ఇది ఒక జమ్మికుంట లోనే కాదు కరీంనగర్ పార్లమెంటు పరిధిలో చాలా చోట్ల ఇదే పరిస్థితి నెలకొందని త్వరలోనే మిగతా నాయకులు కూడా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు.



## రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం అధికారుల పరిశీలన



**జమ్మికుంట, జూలై 17 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ ను అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ గుప్తా తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు జమ్మికుంట పట్టణం నుండి కొత్తపల్లి కి వెళ్లేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయడంతో పాటు ఎక్స్ప్రెస్ రైలు నిలుపుదల చేసేందుకు ప్లాట్ ఫామ్ ను పొడిగించాలని కోరారు. అదేవిధంగా వృద్ధులు మొదటి ప్లాట్ఫారం నుండి రెండవ ప్లాట్ఫారం కు వెళ్లేం దుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి కోసం లిఫ్ట్ ను ఏర్పాటు చేయడంతో పాటు బుకింగ్ రిజర్వేషన్ కౌంటర్ ను పెంచాలని, రైల్వే స్టేషన్ ఆవరణంలో ఉన్న టాయిలెట్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని డివిజనల్ అసిస్టెంట్ మేనేజర్ గుప్తాను కోరారు. అనంతరం రైల్వే అధికారులు కొత్తపల్లి నుండి జమ్మికుంటకు ఏర్పాటు చేయవలసిన ఫుటోవర్ బ్రిడ్జ స్థలాన్నిపరిశీలించడంతోపాటు బిజెపి నాయకులు తో పాటు స్థానికులు తెలిపిన సమస్యలను గురించి ఆరా తీసి పూర్తి సమాచారాన్ని ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందజేస్తామని వారు పేర్కొన్నారు. అదేవిధంగా వారం పది రోజులలో ఉప్పల్ రైల్వేస్టేషన్లో ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అవుతుందని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి జమ్మికుంట రైల్వే స్టేషన్ ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ తోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో విఫలం

### బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ



**మల్యాల, జులై 16 (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో విఫలం తోపాటు 420 హామీలపై ఇంటింటికి విస్తృత ప్రచారం చేయాలని బిజెపి పార్టీ కార్యకర్తలకు జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు .మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన సౌకర్యాల కోసం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించారని అలాగే కరీంనగర్ ఎంపీ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండలంలో సిసి రోడ్ల నిర్మాణంతో పాటు బోర్లు కూడా వేయించడం జరిగిందని స్థానిక సంస్థ ల ఎన్నికల్లో అధిక సీట్లు సాధించడానికి కార్యకర్తలు పని చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, ఎంపీటీసీలు సంఘని రవి, రాచర్ల రమేష్, కొల్లూరు గంగాధర్ ,నా యకులు బుట్ల ప్రసాద్, కెల్లేటి రమేష్, కుడుదల ,రాజయ్య ,ముదుగంటి రాజు, కొండ బత్తిని గంగాధర్ ,కరబూజ చక్రం గౌడ్, పిల్లి రాజశేఖర్, కటకం లత, అవుదుర్తి రమ, కట్ట జ్యోతి ,నక్క ఆనందం, పొన్నగంటి గౌతం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో ఘనంగా వాహిని షాపింగ్ మాల్ ప్రారంభం

### సినీనటి అనుపమ పరమేశ్వరన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు



**కరీంనగర్, జులై 16(నినాదం):** కరీంనగర్ పట్టణం ఉస్మాన్ పురలోని వాహిని షాపింగ్ మాల్ ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. సినీనటి అనుపమ పరమేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఓం ప్రకాష్ జాజు సారీస్ ప్రవేట్ లిమిటెడ్ హైద్రాబాద్ వారి చేతులమీదుగా ఘనంగా షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. షాపింగ్ మాల్ యజమాని వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మా షాపింగ్ మాల్ ప్రారంభానికి వచ్చిన కస్టమర్లకు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు, మా శ్రేయోభిలాషులకు పత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఎల్లపుడు మీ ఆదరాభిమానాలు ఇలాగే వుండాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో వేణు భాయ్ జాజు . కమల్ భాయ్ జాజు , వేముల శ్రీనివాస్, విష్ణు, దేవరాజ్, నాగరాజ్, శ్రీకాంత్, మెండే అనిల్ కుమార్ , గడ్డం అభిషేక్ , కొమురవెల్లి రవితేజ, గాజుల అరుణ్ కుమార్, ప్రశాంత్, దీకొండ రాజు తదితరులు ఉన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
17 జూలై
2025


# టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో అందరూ భాగస్వాములు కావాలి

**సమిష్టి కృషితోనే క్షయ వ్యాధి నిర్మూలన సాధ్యం**
**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**
**టీ.బీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపు**




**నిజామాబాద్ ప్రతినిధి, జూలై 16 (నినాదం):** క్షయ వ్యాధి రహిత దేశంగా భారత్ ను తీర్చిదిద్దాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై రాష్ట్ర గవర్నర్ బుధవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, సమిష్టి కృషితోనే సమగ్ర ప్రగతి కల సాకారం అవుతుందని, ఈ దిశగా ప్రభుత్వ యంత్రాంగం అధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు అన్ని వర్గాల వారు తోడ్పాటుగా నిలువాలని హితవు పలికారు. ప్రతి ఒక్కరు తమకంటూ ఏదైనా ప్రతిభను కలిగి ఉంటారని, దానిని సమాజ ప్రగతి కోసం వినియోగించాలని, దీనిని ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలని అన్నారు. సామాజిక, సాహితీ, సేవా, క్రీడా తదితర అన్ని రంగాలలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు, తమతమ రంగాల ద్వారా ఆయా మాధ్యమాలను ఉపయోగిస్తూ క్షయ వ్యాధి నిర్మూలన కోసం కృషి చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన జిల్లాకు చెందిన మలావత్ పూర్ణ, గుగులోత్ సౌమ్యలను టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ కు తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ లుగా వ్యవహరించాలని గవర్నర్ కోరారు. కవులు, రచయితలు తమ రచనల ద్వారా, కళాకారులు ప్రదర్శనల ద్వారా ప్రజలను టీ.బీ నిర్మూలన దిశగా చైతన్యపర్చాలని పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాంగం, రెడ్ క్రాస్ సొసైటీ చక్కటి సమన్వయం ఏర్పర్చుకుని, పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. టీబీ వ్యాధి నిర్మూలనకు స్క్రీనింగ్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించి టీబీ కేసులను గుర్తించాలన్నారు. టీబీ నిర్మూలనకై చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన పేషెంట్లకు దాతల ద్వారా పోషక ఆహార కిట్లను అందించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో స్థితిగతులు, భౌగోళిక స్వరూపం, ప్రాముఖ్యతల గురించి ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ దృష్టికి తెచ్చారు. క్షయ వ్యాధి నిర్మూలన చర్యలలో భాగంగా హై రిస్క్ గ్రూప్ లో ఉన్న వారందరికీ స్క్రీనింగ్, ఎక్స్ రే చేయిస్తున్నామని, టీ.బీ లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. విరివిగా ఎక్స్ రే పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన యంత్రాలను కొనుగోలు చేసేందుకు ప్రత్యేకంగా నిధులు సమకూర్చడం జరిగిందన్నారు. స్వచ్ఛంధ సంస్థలు, దాతల సహకారంతో టీ.బీ పేషంట్లకు పోషకాహార కిట్లను అందిస్తున్నామని అన్నారు. టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ లో అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ, లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేస్తున్నామని తెలిపారు. క్షయ నిర్మూలన కోసం విశేషంగా చేసిన కృషి వల్ల 2022-23 సంవత్సరానికి గాను జిల్లాకు గోల్డ్ మెడల్ దక్కిందని అన్నారు. తలసేమియా బాధితులకు అవసరమైన బ్లడ్ యూనిట్లను రెడ్ క్రాస్ ద్వారా సమకూరుస్తున్నామని, వృద్ధుల కోసం రెడ్ క్రాస్, జిల్లా యంత్రాంగంల సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యధిక సభ్యత్వాలు, విస్తృత సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణను గుర్తిస్తూ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి ఇప్పటికే అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు వరించాయని అన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను గవర్నర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో పని చేస్తూ, క్షయ నివారణలో నిజామాబాద్ జిల్లాను ఆదర్శంగా నిలుపాలని సూచించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారా యణ, పైడి రాకేశ్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆంగోత్ సహాదేవ్ నాయక్ పాత్ర చిరస్మరణీయం



**మహేశ్వరం, జూలై 16 (నినాదం) :** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలం సారం బండ తండా గ్రామపంచాయతీ దొంతుల గుట్ట తండా కు చెందిన గిరిజన నాయకుడు ఆంగోత్ సహ దేవ్ నాయక్ పాత్ర చిరస్మరణీయమని పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు నాయకులు గిరిజన నాయకులు స్నేహితులు బంధువులు మిత్రులు గిరిజన నాయకుడు ఆంగోత్ పాండ్యా నాయక్ కొనియాడారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలం దొంతల గుట్ట తండా స్థానిక గిరిజన నాయకుడు ఆంగోత్ సహ దేవ్ నాయక్ దశదినకర్మ వేడుకలను పురస్కరించుకుని ఆంగోత్ పాండ్యా నాయక్, ఆంగోత్ జగన్ నాయక్, ఆంగోత్ లక్ష్మణ్ నాయక్, ఆంగోత్ విజయకుమార్,ఆంగోత్ కవితా బిక్షపతి, ఆంగోత్ కళా శివ శంకర్ నాయక్, బుజ్జి దశరథ్ నాయక్, కౌసర్ రాజు నాయక్, కవిత బాలు నాయక్, సీనియర్ నాయకులు మూడవత్ గౌతమి టీక్య నాయక్, రామావత్ శారద థావుర్యా నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర నాయకులు రామావత్ పద్మ తార సింగ్ నాయక్ ల ఆధ్వర్యంలో నాయకుల, బంధువు, మిత్రుల, కుటుంబ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... ఆంగోత్ సహ దేవ్ నాయక్ పరిపూర్ణ నాయకుడని ఏ పరిస్థితుల్లోనైనా తన ధైర్య సాహసాన్ని కోలుకోలేద ని ఆయన ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి దృఢంగా నిలబడ్డారన్నారు. నాయక్ పాలనలో సురక్షితం కోసం ప్రజలు భావించారన్నారు. ఆయన ఆశయాల సేవలను గిరిజన సోదరులు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామావత్ రూప్ సింగ్, వర్త్యవత్ సక్రు నాయక్, మనోజ్ కుమార్, సాయికుమార్, దేవ్ సింగ్ నాయక్, రామావత్ బాల్య నాయక్, శివలాల్ నాయక్, రామావత్ వాల్యానాయక్, జవహర్ లాల్ నాయక్, రామావత్ సక్రియా నాయక్, బంధువులు స్నేహితులు మిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్**



**చేవెళ్ల జూలై 16(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళల సత్తా చాటాలని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ పిలుపునిచ్చారు.బుధవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ కార్యకర్తల ఎగ్జిక్యూటివ్ సమావేశంను మహేశ్వరం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని దిశా నిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్లు అమలు పరిచిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కి రాష్ట్ర మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థలు ఎన్నికలకి మహిళా కాంగ్రెస్ బలోపేతానికి సంబంధించిన విషయాలు మహిళా విభాగ కమిటీలు పార్టీ యొక్క నియమాలను పాటించాలని సూచించారు. అనంతరం ఆషాడం గోరింటాకు సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా చైర్మన్ అనిత రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ లక్ష్మమ్మ రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కమలమ్మ బ్లాక్ అధ్యక్షురాలు పద్మా రెడ్డి జనరల్ సెక్రెటరీ సుగుణ రెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ ప్రెసిడెంట్ అమృ త నాయుడు జలపల్లి మున్సిపల్ ప్రెసిడెంట్ నజీమ్ సుల్తాను కందుకూర్ కందుకూరు మండల ప్రెసిడెంట్ కవిత నమీర్పేట్ మున్సిపల్ ప్రెసిడెంట్ పద్మశ్రీ భారతమ్మ ప్రభావతి సరూర్నగర్ ప్రెసిడెంట్ అరుణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కీసరలో సర్వేనంబర్ 9లో కబ్జాకు గురి

**ముదిరాజ్ కులస్తుల స్మశానవాటిక కాపాడాలన్న ముదిరాజ్ సంఘం**



**కీసర, జూలై 16, (నినాదం) :** తండ్రిని చూడని కొడుకు ఆవేదన :మా నాన్నమిధ ప్రేమతో అప్పుడప్పుడు స్మశానవాటికకి వచ్చి గోరిని శుభ్రపరిచే వాడిని, కానీ ఇప్పుడిక్కడ గోరి ఆనవాళ్లు లేకుండా చేసారని కన్నీరు పెట్టుకున్న శ్రీనివాస్ ముదిరాజ్. శ్రీనివాస్ ముదిరాజ్ వివరాల ప్రకారం...దమ్మాయిగూడా మున్సిపాలిటీ కీసర మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులకు చెందిన స్మశాన వాటికను కొందరు కబ్జా చేస్తున్నారని ముదిరాజులు అన్నారు. కీసర గ్రామంలో గల కీసరగుట్ట రోడ్డులో సర్వేనెంబర్ 9 లో ముత్తాతల కాలంలో దాదాపు 100 ల సంవత్సరాల పైన ముదిరాజుల స్మశాన వాటిక కోసం 10 గుంటలు స్థలాన్ని కేటాయించారని, ఇప్పుడు కొందరు ఆ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడున్న స్మశాన వాటికలో గోరీలను సైతం తవ్వేస్తున్నారని తెలిపారు. స్మశాన వాటికకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించకుండా బ్లాక్ పరదలు కట్టి, స్మశాన వాటికకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ముదిరాజ్ కులస్తులకు చెందిన స్మశాన వాటికను కాపాడడాలని కోరారు. ఓ కొడుకు ఆవేదన : నాయకపు శ్రీనివాస్ మాట్లాడుతూ తన నాన్నని చూడలేదని, తనకు ఊహ రాకముందే చనిపోయాడని వారి తాత నానమ్మ లు తెలిపారన్నారు. మా నాన్నమిధ ప్రేమతో అప్పుడప్పుడు స్మశానవాటికకి వచ్ఛి గోరిని శుభ్రపరిచి వెళ్తుంటానని, కానీ ఇప్పుడు వచ్చి చుస్తే అక్కడ గోరి లేదని కన్నీరు పెట్టాడు. నాన్నమిధ ఉన్న ప్రేమ అంతులేనిదని , ఈరోజు మా నాన్నకు గుర్తుగా ఇక్కడ అనవాళ్ళుకూడా లేకుండా చేశారన్నారు. స్మశాన వాటికని కాపాడాలని కోరారు. స్మశానవాటికలో తమ విలువైన ఎన్నో జ్ఞాపకాలతో, దుఃఖంతో ఉండే స్మశాన వాటికని కూల్చేయాలని చూస్తున్నారని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అక్రమంగా కబ్జాలకు గురి చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ప్రజా కళాకారుడు నండ్రు పద్మారావు మృతికి పీఎన్ఎం, కేవీపీఎస్ నివాళులు



**వైరా జులై 16 (నినాదం) :** వైరా పట్టణ ప్రజానాట్యమండలి కళాకారుడు, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యుడు నండ్రు పద్మారావు మంగళవారం రాత్రి వైరాలోని ఆయన స్వగృహంలో గుండెపోటుతో మరణించారు. ఆయన మృతికి కెవిపిఎస్, పిఎన్ఎం జిల్లా కమిటీలు తరపున ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. బుధవారం వైరా పట్టణం బోడేపూడి కాలనీలో ఆయన భౌతికకాయానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిఎన్ఎం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కె.దేవేంద్ర మాట్లాడుతూ పద్మారావు ప్రారంభం నుండి కళల మీద మక్కువతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రజానాట్యమండలి ఉద్యమంతో కలిసి ప్రయాణించారని, ఈ ప్రయాణంలో చివరి వరకు తను నమ్మిన సిద్ధాంతం వైపే ప్రయాణం చేశారని, ప్రజా కళాకారుడిగానే కనుమూసారని అన్నారు. వైరా రైతు నాటిక బృందంతో అనేక సంవత్సరాలు అనేక కళారూపాలతో విడదీయరాని బంధం తనదని, అటువంటి మిత్రుడు అనుకోకుండా గుండెపోటుతో మరణించడం కళా రంగానికి తీరని లోటని అన్నారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ మాట్లాడుతూ అనేక సామాజిక ఉద్యమాలలో పాల్గొంటూ జిల్లా కమిటీ సభ్యుడిగా ఉన్నటువంటి పద్మారావు మరణం సామాజిక ఉద్యమాలకు పూడ్చలేని లోటని వారికి సామాజిక విప్లవ జోహార్లు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ప్రజానాట్యమండలి (పిఎన్ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సదానందం, సీనియర్ కళాకారులు చెరుకుమల్లి వెంకటేశ్వరరావు, పూర్ణకంటి రామారావు, సిపిఐ(ఎం) కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు నివాళులర్పించారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన మల్లారం విద్యార్థిని

**రన్నింగ్ విభాగం లో 2 బంగారు పథకాలు**



**భీమదేవరపల్లి, జూలై 16 (నినాదం) :** ఢిల్లీలో నిర్వహించిన ఓపెన్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో హనుమకొండ జిల్లా భీమాదేవరపల్లి మండలం లోని మల్లారం గ్రామానికి చెందిన గరిగే అభినయశ్రీ రెండు బంగారు పతకాలను సాధించి గ్రామ గర్వంగా నిలిచింది. 100 మీటర్లు, 200 మీటర్ల విభాగాల్లో పాల్గొన్న అభినయశ్రీ పోటీలో తన ప్రతిభను చాటుతూ రెండు విభాగాల్లోనూ మొదటి స్థానం దక్కించుకుంది. తన విజయానికి తల్లిదండ్రులు, కోచ్ మరియు గ్రామస్తుల మద్దతే కారణమని అభినయశ్రీ పేర్కొంది. ఈ ఘన విజయంపై ఆమెకు పలువురు శు భాకాంక్షలు తెలిపారు. గ్రామస్థులు, స్థానిక నాయకులు అభినయశ్రీని ఘనంగా సన్మానిస్తూ ఆమె భవిష్యత్తు మరింత వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

## రామంతాపూర్ మల్లికార్జున స్వామి ఆలయం పునరుద్ధరణకు 40 లక్షల నిధులు

**రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పిన ఆలయ కమిటి సభ్యులు**



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై16(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం రామంతాపూర్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ఏకంగా రూ.40 లక్షల నిధులను మంజూరు చేసింది. అందుకు సంబంధించిన ఆలయాల పునర్నిర్మాణం, పునరుద్ధరణకు నిధులతో పాటు పరిపాలన అనుమతులు సైతం మంజూరు అయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆలయ నిర్మాణ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లారు. వారిద్దరి ఆమోదంతో ఆలయానికి రూ.40 లక్షల నిధులను రాబట్టారు. రామంతాపూర్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణం, పునరుద్ధరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు పత్రాన్ని పరమేశ్వర్‌రెడ్డి ఆలయ నిర్వాహకులకు అందచేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి కొండా సురేఖకు, మందుముల పరమేశ్వర్‌రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రామంతాపూర్ మల్లికార్జున స్వామి ఆలయ ఈ ఓ సురేందర్, దేవాలయ ఛైర్మెన్ నామ్ రాజీ రెడ్డి, దేవాలయ ప్రధాన అర్చకులు శేఖర్ బాబు శర్మ, సతీష్ గౌడ్, జంగయ్య, శోభ, లింగంపల్లి రామకృష్ణ ,యాదగిరి బాబు రావు, పాల్గొన్నారు.

## బోనాల పండుగ సన్నద్ధత పై ఆలయ కమిటీ సభ్యులచే ప్రత్యేక సమావేశం



**కుషాయిగూడ ఎస్ హెచ్ ఓ భాస్కర్ రెడ్డి**

**కాప్రా జూలై 16 (నినాదం):** బోనాల పండుగ సన్నద్ధతపై కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ఆలయ కమిటీ నిర్వాహకులచే కుషాయిగూడ ఎస్హెచ్ఓ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఆలయాల నిర్వాహకులు శాంతి కమిటీ సభ్యులచే సమావేశం రాబోయే బోనాలు ఉత్సవాల సందర్భంగా స్టేషన్ పరిధి లోని వివిధ ఆలయాల నిర్వాహకులు ఉత్సవ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు కుషాయిగూడ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉత్సవాలు శాంతియుతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించడానికి ఉత్సవ కమిటీలకు సూచనలు సలహాలు అందించారు. ఉత్సవాలు నిర్వహించే ప్రతి ఒక్క కమిటీ పోలీస్ పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల యందు అల్లరి మూకలను నియంత్రించడానికి పోలీసులకు సహకరించాలని సూచించారు. ఉత్సవాలను శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో భక్తి భావంతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐలు బి శ్రీనివాస్, ఎన్ వెంకన్న, సాయిలు, విజయ్ పాల్గొన్నారు

## గ్రామాల్లో స్వచ్ఛసర్వేక్షన్ సర్వే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి, కాటారం, మహముత్తారం, మహదేవపూర్ మండలాల్లోని పలు గ్రామ పంచాయతీల్లో అకాడమీ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీల్లో ఎంపీడీఓలు, ఎస్బీఎం కోఆర్డినేటర్లు బాస్కర్, వెంకటేష్‌లు పర్యటించి పారిశుద్ధ్య పరిస్థితిని మెరుగుపర్చేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు. సర్వే నిర్వహణలో చెత్త నిర్వహణ తీరు, తరలింపు, ప్రభుత్వ సంస్థల సహకారం తదితర అంశాలపై నేరుగా ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం వ్యర్థాలు. నిర్వహణ, తడి, పొడి చెత్త వేరు చేయడం, ఇరుగుపొరుగు పరిశుభ్రత, ఇంటి పరిసరాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, ఇంటి దగ్గర శౌచాలయాలు, శుద్ధమైన తాగునీటి సదుపాయం తదితర అంశాలను వారు పరిశీలించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, తెలంగాణ
17 జులై 2025


## ఉచిత లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం



**అల్వాల్, జులై 16 (నినాదం):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని ఆల్వాల్‌లో ఉన్న సఖి–1 కేంద్రంలో ఉచిత లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభమైంది. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్‌పర్సన్ ఎస్.ఎన్. శ్రీదేవి గారి సూచనల మేరకు, మెడ్చల్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ మరియు సీనియర్ జడ్జి శ్రీ కిరణ్ కుమార్ ఈ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా:మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి శ్రీమతి శారదజిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ శోభా ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ రాజా రెడ్డి సభ్యులు నాగ జయశ్రీ గారు, అర్చన , బి ఆర్ బి కోఆర్డినేటర్ తిరుమలసఖి ఇంచార్జ్ అధికారి శ్రీమతి రోజ,కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజర్ శ్రీవాస్మరియు సఖి సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొందరు మహిళలు హాజరై తమ న్యాయ సంబంధిత సందేహాలకు నిపుణుల నుంచి సలహాలు పొందారు. ఉచిత న్యాయసహాయ సేవల ద్వారా మహిళలు తమ సమస్యలపై స్పష్టత పొందేలా చేయడం లక్ష్యంగా ఈ క్లినిక్‌ను ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.

### ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు

## కల్పించడమే లక్ష్యం

### బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్, జూలై 16 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాలనీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలు పరిష్కరించాలని చంబిపూర్ కృష్ణను కోరగా సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని తాజా మాజీ కౌన్సిలర్లు మైసిగారి వెంకటేష్, శివనూరి మల్లేష్ కాలనీ ప్రజలు వినతి పత్రాలు అందజేశారు.మల్లంపేట మాజీ ఎంపీటీసీ, తాజా మాజీ కౌన్సిలర్ మాదాస్ వెంకటేశం పుట్టినరోజు పర్వదిన సందర్భంగా శంభీపూర్ క్రిష్ణ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రొమ్ము క్యాన్సర్‌పై ఉచిత వైద్య శిబిరం




**అల్వాల్, జూలై 16 (నినాదం):** అల్వాల్ పట్టణ పరిధిలోని మచ్చ బొల్లారం మహాత్మా గాంధీ బస్ స్టాప్ వద్దఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష మరియు అవగాహన కార్యక్రమం బిజెపి స్టేట్ మోర్చ ప్రచార కార్యదర్శి మొయ్యి సుజాత ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పేద ప్రజల ను దృష్టిలో పెట్టుకొని 20 సంవత్సరాలు పైబడి ఉన్న మహిళలకు మాత్రమే రొమ్ము పరీక్షకు అర్హులు అని తెలిపారు. ఈ మధ్యకాలంలో రొమ్ము క్యాన్సర్ రోజురోజుకు పెరుగుతుందని ముందుగా గుర్తించి చికిత్స చేయడం సులభతరం అవుతుందని భయపడాల్సిన అవసరం లేదని ప్రారంభ దశలో కనుగొనబడితే రొమ్ము తొలగింపు అవసరం లేదని తెలియపరిచారు. ఈ శిబిరమునకు ఏఐజి హాస్పిటల్స్ మరియు గ్రాన్యూల్స్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో మోయ్యి సుజాత, ప్రసన్న స్టేట్ మహిళ ఆఫీస్ ఇంచార్జ్, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు మోయ్యి ప్రదీప్ సౌజన్యంతో ఈ శిబిరం నిర్వహించారు. దాదాపు150 పైననే మహిళలు పాల్గొన్నారు. బిపి, షుగర్, పరీక్షలు నిర్వహించి వాళ్లకు ఉచిత మందులు పంపిణీ చేసినట్లు మోయి సుజాత తెలిపారు.

## మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

### అధిక వడ్డీలు ఇస్తామని మాయ చేసే వారి మాటలు నమ్మొద్దు

### డి.ఎస్.పి రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ జులై 16 (నినాదం):** లక్కీ స్కీం అధిక వడ్డీల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్ చేసినట్లు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు బుధవారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన వెల్లడించిన వివరాలు మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ బోర్డ్ కాలనీకి చెందిన బండి సంధ్య గత కొద్ది కాలంగా తోటి మహిళలకు 15% 20% 30% అధిక వడ్డీ వడ్డీ ఇస్తామని ఆశ చూపి 5 10 20 రోజులకు చెల్లిస్తామని, లక్ష రూపాయలకు 5 రోజులకు 75 వేల వడ్డీ 15% చొప్పున, 10 లక్షలకి 30% చొప్పున 3 లక్షల వడ్డీ ఆశ చూపి ఈ విధంగా అధికంగా వడ్డీ ఆఫర్ చేసి 9 మంది దగ్గర నుండి 32 లక్షలు డిపాజిట్ చేయించుకున్నారని వారిలో కొంతమంది ఒత్తిడి చేయడంతో 6 లక్షల రూపాయలు చెల్లించారని మిగతావి మిస్యూస్ చేసుకొని చాలామంది మహిళలను దారుణంగా మోసం చేయడం జరిగిందని తెలిపారు బండి సంధ్య అఖిరా ఇద్దరు కలిసి ఒక సంవత్సరం నుండి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు వీరికి డబ్బులు ఇచ్చిన వ్యక్తులు ఒత్తిడి చేయడంతో వారికి డబ్బులు చెల్లించడానికి కొత్తగా ఫ్రెండ్స్ ఎంటర్ప్రైజెస్ పేరుతో కొత్త సంస్థను రిజిస్ట్రేషన్ చేయించి దానిలో లక్కీ డ్రా మళ్లీ మొదలు పెట్టారని ఇది మనీ సర్కులేషన్స్ స్కీం అని అన్నారు ఈ స్కీమ్ లో ఇప్పటివరకు 74 మంది సభ్యులు చేర్చుకోవడం జరిగిందని అన్నారు ప్రతి సభ్యుడు నెలకు ?1000 చొప్పున 15 నెలలు కట్టాలి క్రమంగా నెలల వారీగా వారికి ప్రైసెస్ ఆఫర్ చేస్తారు గెలుపొందిన వారికి ఇప్పటివరకు ఎవరికి కూడా అమౌంట్ కానీ ప్రైసెస్ కానీ డబ్బులు కానీ ఇవ్వడం జరగలేదని అన్నారు వీరిపై రెండు వేరువేరు కేసులను నమోదు చేసి వారి వద్ద నుండి పలు డాక్యుమెంట్లు, బాండ్ పేపర్లు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించడం జరిగింది అన్నారు అధిక వడ్డీలు లక్కీ స్కీంలో పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి సూచించారు లక్కీ స్కీములు, చిట్టీల పేరుతో ఆర్థిక నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వన్టౌన్ సిఐ మోతి రామ్ ఎస్సై సైదిరెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అసలైన జర్నలిస్టులను గుర్తించండి

### అక్రిడేషన్స్ నిబంధనలు కఠినతరం చేయాలని తెలంగాణ ప్రెస్ అకాడమి ఛైర్మన్‌ను కోరిన టీజేఎస్ఎస్ నాయకులు



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై16(నినాదం):** పది పాసై, జర్నలిజం చేసిన వాళ్ల అందరికీ పరీక్షలు పెట్టి అక్రిడేషన్ జారీ చేయండి.. టోల్గేట్ ల వద్ద రిపోర్టర్లకు ఉచిత ప్రయాణం కల్పించాలి, అనారోగ్యానికి గురైన రిపోర్టర్ల ఆసుపత్రి బిల్లులో సగం అకాడమీ భరించాలి, మరణించిన జర్నలిస్టు కుటుంబానికి 5 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి, అక్రిడేషన్ జారీలో 20 శాతం మంది రిపోర్టర్లకే న్యాయం జరుగుతుందని 80 శాతం అక్రిడేషన్ కార్డులు అనర్హులకు ఇచ్చి పక్కదారి పడుతున్నాయి. అక్రిడేషన్ కార్డులు అమ్ముతున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అక్రిడేషన్ కార్డులు రాకపోవడంపై తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. అదే కాకుండా గత ప్రభుత్వంలో అక్రిడేషన్ కార్డు జారీలో అనేక అవకతవకలు జరిగాయని ప్రస్తుతం మీ ఆధ్వర్యంలో అలాంటి ఆవకాతవాకాలకు అవకాశం ఇవ్వకుండా పారదర్శకంగా సమాచార శాఖ నియమ నిబంధనల ప్రకారము అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం తరఫున ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కోరారు. గత ప్రభుత్వంలో అక్రిడేషన్ కమిటీలు అంటూ పెట్టి అక్రిడేషన్ కార్డులను ఆయా కమిటీల సభ్యులకు ఇచ్చుకొని నిజమైన జర్నలిస్టులకు ఇవ్వకుండా తప్పుదోవ పట్టించి అర్హత లేని వాళ్లకు అక్రిడేషన్ కార్డులు జారీ చేసినారు ఇదే కాకుండా జర్నలిజం విద్య చదివిన వాళ్లకు కూడా అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా తమ యూనియన్ లో ఉన్న వారికే ఇప్పించుకున్నారు. ఇది తెలంగాణలో అనేక జిల్లాలలో జరిగిన పరిస్థితి. నిజమైన జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో అన్యాయం జరిగింది. ఇదే కాకుండా కొన్ని పత్రిక యజమాన్యాలు అంగట్లో సరుకు లాగా అక్రిడేషన్ కార్డులను 20వేల నుండి 50 వేల వరకు అమ్ముకున్నారని కొన్ని పత్రిక యజమాన్యాలు అక్రిడేషన్ కార్డులు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని ఇప్పటికీ ఇప్పించలేదన్నారు. ఇలా అక్రిడేషన్ కార్డుల కోసం అవినీతి బాగా జరుగుతుంది అందుకోసమే డిపిఆర్ఓల సమక్షంలో పదవ తరగతి పాసైన రిపోర్టర్ నుండి జర్నలిజం డిగ్రీ చదివిన రిపోర్టర్ల వరకు రాత పరీక్షలు నిర్వహించి పాసైన వాళ్లకు మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని దానితో నిజమైన జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని అంగట్లో ఇష్టరాజ్యంగా అక్రిడేషన్ల జారీ జరగదని సూచించారు. అక్రిడేషన్ కార్డులు అమ్ముకోవడం వల్ల నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు లభించక చాలా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొబ్బరి బొండాలు అమ్మే వ్యక్తులకు, వాహనాలు రిపేర్ చేసే వ్యక్తులకు చివరికి సర్పంచులకు కూడా గత ప్రభుత్వంలో అక్రిడేషన్ కార్డులు జారీ చేశారు అంటే పరిస్థితి ఎంత అద్వాన్న స్థితికి దిగజారిపోయిందో ఇదంతా అక్రిడేషన్ కమిటీ సభ్యుల కనుసైగల్లోనే జరిగింది. కాబట్టి అక్రిడేషన్ కమిటీలను రద్దుచేసి కేవలం డిపిఆర్ఓ ల ఆధ్వర్యంలోనే అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తే అర్హులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అక్రిడేషన్ కలిగిన రిపోర్టర్లకు టోల్ గేట్ల వద్ద పాసులు మంజూరు చేయాలని వార్తల కోసం రాష్ట్రవ్యాప్తంగా సంచరించే జర్నలిస్టులు చాలామంది ఉన్నారు వాళ్లకు ఈ ఇలాంటి వెలుసుబాటు కలిగించాలని కోరారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ జర్నలిస్టుల సంక్షేమం కోసం 100 కోట్లు విడుదల చేశారని చెప్పుకున్నారు కానీ కేవలం 42 కోట్లు జారీ చేసి మిగిలిన నిధులు ఇవ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ పత్రికలలో విధులు నిర్వహించే ప్రతి జర్నలిస్టు అనారోగ్యాలకు గురై ఆస్పత్రులలో లక్షలు ఖర్చు చేస్తున్న జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ తరఫున ఆసుపత్రి బిల్లులలో సగం డబ్బులు ప్రెస్ అకాడమీ భరించాలని కోరారు. జర్నలిస్టులు మరణిస్తే వాళ్ళ కుటుంబానికి ప్రెస్ అకాడమీ తరఫున 5 లక్షల రూపాయలు అందించాలని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం కోరుతుంది. జర్నలిస్టుల పిల్లలకు డిగ్రీ వరకు ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలలో ఉచిత విద్య అందించే విధంగా జీవో ఇచ్చే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, అధికార ప్రతినిది బాపట్ల కృష్ణమోహన్, వైస్ ప్రెసిడెంట్ ఆకుల కిరణ్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ సంతోష్ రాజ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని తెలంగాణే లక్ష్యంగా వన మహోత్సవం

### శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ల జులై 16(నినాదం):** పచ్చదనమే లక్ష్యంగా వృక్ష మహోత్సవానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని శాసనసభ్యులు కాలే యాదయ్య పేర్కొన్నారు.బుధవారం చేవెళ్ల మునిసిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీ మండల పరిధిలోని ఆలూరు గ్రామంలోని ప్రభుత్వ దవాఖానలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు.పచ్చదనమే లక్ష్యంగా వృక్ష మహోత్సవం ఉత్సవం ద్వారా ప్రజలలో చెట్లు నాటడం, వాటిని పెంచడం పర్యావరణ సంరక్షణ కోసం చెట్లు నాటడం వలన గాలి మలినాలు తగ్గి ఆక్సిజన్ పెరుగుతుందని,అన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి పి ఎస్ ఎస్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి గోనె ప్రతాపరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, సీనియర్ నాయకులు సున్నప్ప వసంతం ఏఎంసీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి మధుసూదన్ రెడ్డి మల్లేష్ యాదవ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత వెంకటరెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్
మాజీ ఎంపిటిసి గుండాల రాములు మాజీ యువజన అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కాలనీ వాసులు, గ్రామస్తులు మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### డీజే సాంప్రదాయానికి స్వస్తి చెప్పి..

## శబ్ద కాలుష్యాన్ని నివారిద్దాం

### జిల్లాలో గణేష్ ఉత్సవాల ఊరేగింపుల్లో డీజే నిషేధం

### సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

### వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, జులై 16 (నినాదం):** డిజె సాంప్రదాయానికి స్వస్తి చెప్పి శబ్ద కాలుష్యాన్ని నివారిద్దామని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశించారు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలని జిల్లాలో గణేష్ ఉత్సవాల ఊరేగింపుల్లో డిజె నిషేధించినట్లు ఆయన చెప్పారు. బుధవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులకు, డీజే యజమానులు, నిర్వాహకులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సమావేశం నిర్వహించారు.జానపద కళాకారులు, చెక్కభజన మండలి, సాంస్కృతిక కళా మండలి, భజన మండలి వివిధ కళాకారులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి గణేష్ మండపాలు నిర్వాహకులకు ముత్యాలు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధిక శబ్ద తీవ్రత గల డిజె శబ్ద కాలుష్యాన్ని ఉత్సవాలు, శుభకార్యాలు, ర్యాలీలో ఉపయోగించడం వల్ల అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అందరికీ తెలుసని ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులు ఈ డీజే సాంప్రదాయానికి అలవాటు పడి తప్పతాగి విచ్చలవిడిగా చిందులు వేయడం ఒక ఫ్యాషన్ గా మారిందని ఆయన వివరించారు. సాంప్రదాయ బద్ధంగా జరగాల్సిన గణేష్ ఉత్సవాలలో డీజే సౌండ్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయని, అంతే కాక సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై వనపర్తి జిల్లా పరిధిలో గణేష్ ఉత్సవాలలో డిజె సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సాంప్రదాయ బద్ధంగా శబ్ద కాలుష్యాన్ని నివారించడానికి జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు షేర్ బ్యాండ్, సన్నాయి, డిల్లెం బల్లెం, కోలాటం, చెక్కభజన, పండరి భజన, ముత్య ప్రదర్శనలతో ఉత్సవాలు జరుపుకుంటూ శబ్దకాలుష్యాన్ని నివారిస్తూ దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.పండుగలు సంప్రదాయంగా జరుపుకునే విధంగా ప్రతి ఒక్కరు సహకరిస్తూ రాష్ట్రంలోని వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ కోరారు. ఈ డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే (బిఎన్ఎస్) 223, 280, 292, 293, 324, (బిఎన్ ఎస్ఎస్) 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ వెల్లడించారు. ఈ నిషేదిత ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్లు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. మీసాల రాము కళాకారుడు రాసిన "కలియుగం కలికాలం ఏమాయనో" అనే పాట సీడీని జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులకు, కళాకారులను ఎస్పీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ డిఎస్పీ ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ కృష్ణ, ఆత్మకూరు సిఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, గోపాల్ పేట్ ఎస్సై నరేష్, ట్రాఫిక్ ఎస్సై సురేందర్, కవులు, కళాకారులు మీసాల రాములు, సవారయ్య, పాండురంగయ్య, ఉందేకోటి కృష్ణ, గంధం నాగరాజు, శ్యామల, ప్రసన్న రాణి, శ్రీదేవి, జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వార్డ్ నెంబర్ కుటుంబానికి ఆర్థికసాయం



**హుజూర్‌నగర్, జూలై 16(నినాదం):** అనారోగ్యంతో మంచానికే పరిమితమైన.గుండ్ల పహాడ్ గ్రామ పంచాయతీ నర్లింగలగూడెం గ్రామానికి చెందిన మాజీ వార్డు నెంబర్ భూక్యా యశోద.దేవోజి కుటుంబానికి పాలకీడు మండలం మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్ గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ పలు హాస్పటల్లో చికిత్స పొందుతున్న యశోదను ఎంపీపీ గోపాల్ నాయక్ పరామర్శించారు. తక్షణ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఆమెకు పదివేల(10.000) ఆర్థిక సహాయం చేసి ఆయన మెరుగైన వైద్యం చేసుకునేందుకు రాష్ట్ర భారీ నీటిపారుదల. ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవీడు మండలం మాజీ కోఆప్షన్ మెంబర్. ఎండి వాజిద్. గూగుల్ సైదా నేనావత్ వెంకటేశ్వర్లు.నాగు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బస్తాల కోసం రైతుల అవస్థలు



**కమలాపూర్ జులై 16 (నినాదం) :** యూరియా బస్తాలు దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మండల కేంద్రంలో గల వ్యవసాయ సహకార సంఘం యూరియా బస్తాలు వచ్చాయని తెలుసుకున్న రైతులు,మహిళా రైతులు సంఘము కార్యాలయానికి భారీగా చేరుకున్నారు. యూరియా బస్తాల కోసం రైతులు క్యూలో ఉన్నారు.ఎండ ఎక్కువగా ఉండడంతో రైతులు యూరియా బస్తాలు ఎక్కడ దొరకవో అని చెప్పులు సైతం క్యూలో ఉంచారు. యూరియా బస్తాలు సరిగ్గా పంచడం లేదని రైతులు ఆందోళన చేపట్టారు.రైతులు భారీగా చేరుకోవడం కాసేపు రైతుల మధ్య తోపులాట జరిగింది దింతో పోలీసులు అక్కడకు చేరుకొని రైతులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. సరిగ్గా యూరియా బస్తాలు పంచడం లేదని రైతులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఎస్సై మదు కలుగ చేసుకొని రైతులకు సర్ది చెప్పి శాంతింప చేశారు. రైతులు మాట్లాడుతూ అధిక పెట్టుబడులు పెట్టి పంటలు వేస్తే అసలే వర్షాలు సరిగ్గా లేక పంటలకు నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కాస్తో కూస్తో ఉన్న పంటలకు కనీసం యూరియా అయినా వేసి పంటలు కాపాడుకుందామంటే అవికూడా దొరకడం లేదని, వ్యవసాయ పనులు వదిలి పెట్టి భార్యా భర్తలము వచ్చినా యూరియా బస్తాలు దొరకడం లేదని అధికారులు ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

### కాంగ్రెస్ ప్రభుత్వంతోనే

## ఆర్థిక అభివృద్ధి సాధ్యం

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, జూలై 16 (నినాదం):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని, నేడు గ్రామాలలో హామీల అమలుతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.బుధవారం ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో గట్టు ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో పల్లె ప్రకృతి వనం వద్ద నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అలనాటి వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అన్నదాతలకు మంజూరైన రాయితీ రుణాలకు సంబంధించిన పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాతలకు కావలసిన అన్ని రకాల పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సింగిల్ విండో బ్యాంకుల నుంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గోల్డ్ లోన్, వ్యవసాయ రుణాలు, దీర్ఘకాలిక రుణాలను అందజేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, క్యామరాజు, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వెంకట్రావు, సాయిచరణ్ రెడ్డి, క్యామ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, ఆగారం ప్రకాష్, గంజాయి రమేష్, మనాజిపేట సతీష్, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

